ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 01 ఏప్రిల్, 2026 | పేజీలు :08

## అకాల వర్షంతో దెబ్బతిన్న మామిడి తోటల పరిశీలన



**ప్రజాపక్షం/పెగడపల్లి:** మండలంలోనిల్యాగలమర్రి, ఐతుపల్లి, మరియు ఆరవల్లిగ్రామాల్లో అకాల వర్షం కారణంగా మామిడి తోటలకు భారీ నష్టం వాటిల్లింది. మంగళవారం మండల ఉద్యానవన శాఖ ఏఈఓఅనిల్ఆయా గ్రామాల్లో పర్యటించి, వర్షానికి దెబ్బతిన్న మామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గాలివానకు మామిడి కాయలు రాలిపోవడంతో తీవ్ర నష్టపోయిన రైతులు తమ ఆవేదనను అధికారికి వివరించారు. రాలిన కాయలను స్వయంగా పరిశీలించిన ఏఈఓ అనిల్ మాట్లాడుతూ రైతులకు జరిగిన పంట నష్టంపై పూర్తిస్థాయి నివేదికను రూపొందించిప్రభుత్వానికి నివేదిస్తామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు మరియు గ్రామస్థులు పాల్గొని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన

### పలువురు మహిళలకు ఉచిత బస్సు టికెట్ అందించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు మహిళలకు ఉచిత బస్ టికెట్ అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో




మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డీఎంలు ప్రకాశ రావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### నేరాల నియంత్రణకు
# సిసి కెమెరాల తోడ్పాటు



### అడిషనల్ డిసిపి వెంకటరమణ

**ప్రజాపక్షం/వీణవంక:** నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు తోడ్పాటునందిస్తాయని, ఒక్క సిసి కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానమని కరీంనగర్ అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ వెంకట రమణ అన్నారు. మండలంలోని చల్లూరి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో రూ.1.90 లక్షలతో 13 సిసి కెమెరాలు ఎస్ ఆవుల తిరుపతి ఆద్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా కరీంనగర్ అడిషనల్ డిసిపి వెంకటరమణ, హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని, ఇప్పటికే పలు గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరం జరిగినప్పుడు దాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పెద్ద నేరాలను సిసి కెమెరాల ద్వార గుర్తించవచ్చని తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించారు. సిసి కెమెరాలను కాపాడుకోవాలని కోరారు. దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ ఫసియొద్దీన్, ఎల్కపల్లి లక్ష్మణ్, పొదిల రమేష్, తిరుపతి, శ్రీనివాస్, తదితరులున్నారు.

# సమన్వయంతో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లాలో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం పరిధిలో పలు చోట్ల ద్యామేజైన బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ మరో మారు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్&బీ, మిషన్ భగీరథ, ఎన్.పి.డి.సి.ఎల్, లోకల్ బాడీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన విద్యుత్ పోల్స్, త్రాగు నీటి పైప్ లైన్ , రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ఆ ప్రాంతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్యామేజ్ కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెల్ ఫోన్ నెట్ వర్క్ సజావుగా కొనసాగేందుకు వేసవి కాలంలో విద్యుత్ కోతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, మెయింటెనెన్స్ పనుల నిమిత్తం కరెంట్ కోతులు విధించే అవసరం వస్తే బ్యాకప్ ముగిసే లోపు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగేలా చూడాలని అన్నారు. సెల్ ఫోన్ సిగ్నల్, బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ సంబంధించిప్రతి నెలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కాళిందిని, ఆర్ అండ్ బి బావ్ సింగ్ , సి సెక్షన్ సూపరిండెంట్ కుమారస్వామి , సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.



# చికెన్ వ్యాపారులపై కంపెనీల దౌర్జన్యం

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చినబంద్ పిలుపుకు కరీంనగర్ జిల్లా చికెన్ సెంటర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కంపెనీలు మార్జిన్ ఇవ్వకుండా వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయనే ఆరోపణలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎండి నవాబ్ మాట్లాడారు. మార్జిన్ ఇవ్వని కొన్ని కంపెనీలు తమ దౌర్జన్యాన్ని కొనసాగిస్తూ చిన్న వ్యాపారులను నష్టాల్లోకి నెడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో లాభాలు రావడం దూరంగా ఉండగా, వ్యాపారం కొనసాగించడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి నిరసనగా ఏప్రిల్ 1 నుంచి చికెన్ సరఫరా వ్యవస్థలో మార్పులు చేపడుతూ కంపెనీలు విధించిన తక్కువ మార్జిన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాఖ బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్‌వి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి యూనస్, బాలాజీ, జాయింట్ సెక్రటరీ రహీం తదితరులున్నారు.



## సర్వసభ్య సమావేశంలతో రైతు ఎక్కడ?

**ప్రజాక్షం/వీణవంక:** ప్రాథమిక వ్యవసాయ సంఘం లిమిటెడ్ వీణవంక నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం వివాదాస్పదమైంది. 4500 మంది రైతులకు సభ్యత్వం ఉండగా కనీసం పట్టుమని పది మంది రాకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్నారు. రైతులు లేకుండా సర్వసభ్య సమావేశం ఎలా నిర్వహించారని సంబంధిత సీఈవో చందుపట్ల ప్రకాష్ రెడ్డిని వివరణ కోరగా మేం పాంప్లెంట్ కొట్టించి సమాచారమిచ్చాని, వాట్సాప్ ద్వారా మెసేజ్ చేశామని , అయినా రైతులు రాలేదని నిర్లక్ష్యపు సమాధానమిస్తున్నారు. సర్వసభ్య సమావేశాలు తూతూమంత్రంగా నిర్వహిస్తూ రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నారు. ఎజెండాలు, ఆమోదుల రైతులు ఆమోదం తెలియకుండా చేస్తునక్నారని ఆరోపణల చేస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు పలు మార్లు ఫిర్యాదులు చేయడం జరిగిందని, సీఈవో ప్రకాశ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందేనని, రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.

## కెజిబివిల్లో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేసే దిశగా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఒకవిత ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. గ్రామీణ ప్రాంత బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ప్రత్యేక కోచింగ్ ప్రారంభిస్తున్నామని, కేజీబీవీ జూలపల్లి లో, వైద్య రంగంలో రాణించాలనుకునే విద్యార్థినుల కోసం (నీట్) కోచింగ్ ,కేజీబీవీ రామగుండం లో ఇంజనీరింగ్ రంగం పై ఆసక్తి ఉన్న వారి కోసం (జేఈఈ) కోచింగ్ ,కేజీబీవీ సుల్తానాబాద్ లో ,న్యాయ రంగంలో స్థిరపడాలనుకునే విద్యార్థినుల కోసం (క్లాట్) కోచింగ్ ,నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో, పక్కా ప్రణాళికతో కూడిన బోధన అందిస్తున్నామని,విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడంతో పాటు, వారిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు క్రమం తప్పకుండా మాక్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల బాలికలకు పట్టణ విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించి, మెడికల్, ఇంజనీరింగ్, లా వంటి ప్రతిష్టాత్మక రంగాలలో వారు ప్రవేశాలు పొందేలా చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని జీసీడీఓ కవిత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను స్థానిక ఐటిఐ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారి శారద పాల్గొని విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు 800 మీటర్స్ పరుగు పందెం పోటీలను జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా యువజన మరియు క్రీడా అధికారి సురేష్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మొత్తం 28 మంది బాల బాలికలు రావడం జరిగింది. దీనిలో ఎంపిక కాబడిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మ ణ్,పెద్దపెల్లి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల శోభారాణి,కొమురోజు శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ‘అక్బర్‌నగర్’ బతుకులు బూడిదపాలు!

**ప్రజాపక్షం/రామగుండం :** విద్యుత్తు ఉత్పత్తిలో దేశంలోనే పేరుగాంచింది ఎన్‌టిపిసి సంస్థ. కానీ, దీపం కింద చీకటిలా మారింది రామగుండంలోని ఎన్‌టిపిసి భూనిర్వాసిత గ్రామాల ప్రజల పరిస్థితి. గత నాలుగున్నర దశాబ్ధలుగా ఇక్కడి గాలి, నీరు, నేల బూడిద కాలుష్యంతో నిండిపోయింది. బూడిద కాలుష్య నివారణ చర్యలు చేపడ్తున్నామని, భూనిర్వాసిత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెబుతున్న అధికారుల మాటలు నీటి మూటలేనని నిర్వాసితులు వాపోతున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా వీచిన ఈదురుగాలులతో రామగుండం నగరపాలక 26వ డివిజన్ అక్బర్‌నగర్ సమీప ఎన్‌టిపిసి బూడిద చెరువుల నుంచి బూడిద అంతా పైకి లేచి ఇక్కడి పలు కాలనీలను కమ్మేసింది. దీంతో స్థానిక కార్పొరేటర్ బదావత్ నరసమ్మ సారయ్య నాయక్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు అక్బర్‌నగర్ లోని బూడిద చెరువుల కట్ట వద్ద ఉన్న ఎన్‌టిపిసి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. బూడిద కాలుష్య నివారణ చర్యలు చేపట్టడంలేదని, కాలనీల్లో తాగునీటి వసతి కల్పించడంలేదని, ప్రధాన సమస్యలు పరిష్కరించడంలేదని ఆందోళన చేపట్టారు. రాష్ట్రమంతా కోట్లాది రూపాయల సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేపడ్తున్న స్థానిక అధికారులు రామగుండం ప్రాంతంలోని భూనిర్వాసిత గ్రామాలపై మాత్రం చిన్నచూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ ప్రజలు ఆందోళనలు చేపట్టిన సమయంలోనే అధికారులు వచ్చి హామీలు ఇస్తున్నారని అనంతరం వారి జాడ కానరావడంలేదన్నారు. కాగా, తాగునీటి సమస్య పరిష్కరిస్తామని అదేవిధంగా బూడిద కాలుష్య సమస్యను కూడ పరిష్కరిస్తామని ఎన్‌టిపిసి అధికారులు హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు.

### సింగరేణిలో రాజకీయ జోక్యం ఉందని

## కొన్ని యూనియన్లు అనడం హాస్యాస్పదం

**ప్రజాపక్షం/రామగిరి:** సింగరేణిలో రాజకీయ జోక్యం ఉందని కొన్ని యూనియన్లు ఆరోపించడం హాస్యాస్పదమని ఆర్జీ3 ఏపీ ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి విమర్శించారు.అడ్రియాల మైన్‌లో నిర్వహించిన గేటు మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్ నాయకులు ఆరోపించడం విచిత్రంగా ఉందన్నారు. ఈ యూనియన్లకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదని చెప్పగలరా అని కార్మిక సోదరులను ప్రశ్నించారు.టీబీజీకేఎస్‌హయాంలోనే విపరీతంగా రాజకీయ జోక్యం పెరిగిందని, అలాంటి వారు ఇప్పుడు రాజకీయ జోక్యం గురించి మాట్లాడే అర్హత కూడా లేదని ఆయన విమర్శించారు. హెచ్‌ఎంఎస్ యూనియన్‌తో కలిసి పనిచేస్తున్న కవిత రాజకీయ నాయకురాలు కాదా? అలాగే ఏఐటీయూసీలో ఉన్న కూనమనేని సాంబశివ రావు ఎమ్మెల్యే రాజకీయ నాయకుడు కాదా? అని ప్రశ్నించారు.ఇలాంటి పరిస్థితుల్లో ఈ యూనియన్లు రాజకీయ జోక్యం పెరిగిందని ఆరోపణలు చేయడానికి నైతిక హక్కు లేదని అన్నారు.సింగరేణి సంస్థ ఏర్పడినప్పటి నుంచి రాజకీయ జోక్యం ఉందని, ఇది ప్రభుత్వ రంగ సంస్థ కావడంతో ప్రభుత్వం బాధ్యతగా జోక్యం ఉండటం సహజమని తెలిపారు. అయితే గత ప్రభుత్వాల మాదిరిగా అవినీతి జోక్యం కాకుండా, సంస్థ భవిష్యత్తు మరియు కార్మికుల శ్రేయస్సు కోసం మాత్రమే ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ సెంట్రల్ నాయకులు అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు శ్రీధర్ బాబు గా, పలుమార్లు కలిసి సింగరేణి సమస్యలపై మెమోరాండంలు ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా సంతింటికల సమస్య, పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్‌ను కంపెనీ చెల్లించడం, మారు పేరు మార్పు, మెడికల్ బోర్డు కొనసాగింపు వంటి అంశాలపై అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఫిట్ సెక్రటరీ మందల కొమరయ్య, బ్రాంచ్ సెక్రటరీ సాయికృష్ణతో పాటు హరికిషన్, నరేందర్, రెడ్డి రమేష్, ఇంద్రసేన రెడ్డి, సత్తి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలకు నేలకొరిగిన పంటలను పరిశీలించిన మాజీ జెడ్‌పి చైర్‌పర్సన్

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లక్ష్మి దేవిపల్లి, ధర్మానాయక్ తండాలో కురిసిన అకాల వర్షాలకు నేలకొరిగిన బీర తోట, మొక్కజొన్న, వరి పంటలను జగిత్యాల జిల్లా మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ స్థానిక బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు పుట్టెడు దుఃఖంలో ఉంటే ఏ ఒక్క మంత్రి కానీ, ఎమ్మెల్యే కానీ రైతులకు ధైర్యం చెప్పేవారు లేరని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవు కానీ మంత్రులు, ఎమ్మెల్యేల జల్సాల కోసం ఆటల పోటీల కోసం డబ్బులు ఎక్కడివని ప్రశ్నించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని రైతులకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు, రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, సర్పంచ్ సంతోష్ నాయక్, బిఆర్‌ఎస్ నాయకులు సాంబారి గంగాధర్, ఒడ్నాల జగన్, బైరి మల్లేశం, ఎండబెట్ల ప్రసాద్, భాస్కర్ నాయక్, బాధినేని రవి, సుమన్ నాయక్, అత్తినేని నరేష్, అలీమ్, తిరుపతి నాయక్, రాజేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ లో విధులు నిర్వహించి మంగళవారం పదవి విరమణ పొందుతున్న గాజుల ఎల్లయ్య, బూడిద సారయ్య, దొడ్డే మొగిలి, గుల్లి మొగిలి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా జమ్మికుంట మున్సిపల్ కి అనేక సేవలందించి పదవి విరమణ పొందుతున్న వారికి మున్సిపల్ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తాను మున్సిపల్ కుటుంబానికి చెందిన వాడనని మా తాత నుండి నేటివరకు మది మున్సిపల్ కుటుంబం అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యండి ఆయాజ్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్ శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచెర్ల రాజు, కోలుగురి సురేష్, కూతడి తిరుపతి, పొనగంటి విష్ణు, బత్తుల లక్ష్మణ్, దిడ్డి రాము, మంద రాజేష్, మైస రవి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ పన్నుల వసూలు చేయడంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నందుకు మున్సిపల్ కమిషనర్ ఎండి.ఆయాజ్ కి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. అలాగే మున్సిపల్ కి సహకరించిన జమ్మికుంట పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సాయిని రవి తదితరులున్నారు.

## శాతవాహనలో ముగిసిన ఆహార విశ్లేషణ కార్యశాల

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** శాతవాహన విశ్వవిద్యాలయంలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఆహార విశ్లేషన పద్దతులు అనే అంశంపై రెండు రోజుల కార్యశాల మంగళవారం తో ముగిసింది. సభాధ్యక్షుడు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యశాలను వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ముఖ్య అతిధిగా ఉపకులపతి ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ ఆహార విశ్లేషణ జరిగిన కార్యశాల ఆహార పదార్థాల లక్షణాలను అధ్యయనం చేసే ప్రక్రియతో పాటు వివిధ రకాల పరిరక్షించే పద్దతులను నేర్చుకోవడం మంచిదని , దీనితో నాణ్యమైన ఆహారాన్ని తసుకోవాలని వివరించారు. ఈ రెండు రోజుల కార్యశాలలో నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల విధ్యార్థులు జగిత్యాలలోని గురుకు డిగ్రీ కళాశాల విధ్యార్థులతో పాటు ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ విధ్యార్థులు పాల్గొనగా వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అధ్యాపకులు డాక్టర్ హరిత, మస్రత్, సాయి ప్రియ, డాక్టర్ సరస్సుజా, డాక్టర్ రాజు, డాక్టర్ కిరణ్, మధు, అజయ్, రమేష్ రెడ్డి, నరసింహచారి, మల్లారెడ్డి, శ్రీవిద్య పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం.. విరిగిపడ్డ వృక్షం

### పగిలిన ఇంటి పైకప్పు రేకులు తప్పిన పెను ప్రమాదం!



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గత రాత్రి భారీ ఈదురు గాలుల స్వల్పంగా కురిసిన స్వల్పంగా వర్షానికి సల్వాల రవి ఇంటి ముందు ఉన్న భారీ వృక్షాలు వేళ్లతో సహా పెకిలించుకుని రోడ్డుపై విరిగిపడింది. అయితే భారీ వృక్షం కావడంతో రవి ఇంటి రేకుల షెడ్డుకు కొమ్మలు పడడంతో రేకుల షెడ్డు రేకులు పగిలిపోయాయి.అయితే ఆ సమయంలో, వాహనాలు కానీ ప్రజలు ఎవరూ లేకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది.కాగా స్థానిక సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్ తో పాటు ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి, వార్డు సభ్యులు కోమలత స్వామి ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు.

## ఇసుక రవాణా పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో మాత్రమే జరపాలి

**ప్రజాపక్షం/రాయికల్ :** ఇసుక రవాణా పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలోనే జరపాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తాసిల్దార్లకు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.ఉప ముఖ్యమంత్రి మరియు గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి సమక్షంలో మార్చి 10వ తేదీన గనుల శాఖ సమీక్షా సమావేశం జరిగిందని,ఆ సమావేశములో తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్రములోప్రభుత్వ నిర్ణయాన్ని జిల్లాలోని అన్ని మండలాల తహశిల్దార్లు పాటించాలని, మ్యాన్యువల్/ రశీదుల రూపములో ఇసుక రవాణా ఏప్రిల్ 1వ తేదీ నుండి అనుమతించకూడదని ప్రజావాణి సమావేశములో తహశీల్దార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మొరం,గ్రానైట్ మరియు ఇతర ఖనిజాల అక్రమ త్రవ్వకం మరియు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు నష్టపోయిన మామిడి మరియు వరి పంట పొలాలను బిఆర్ఎస్ నాయకులు మరియు రైతులతో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసపూరిత హామీలోకి అధికారంలోకి వచ్చిందని దానికి తోడుగా ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్, రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు చిలక శ్రీనివాస్,మండల మైనార్టీ అధ్యక్షులు ఉప సర్పంచ్ ఎండి చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేట్ లో పౌర హక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలం కిష్టంపేట్ గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని అంబేద్కర్ సంఘం లో రెవెన్యూ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పేరుతో వ్యక్తులను తక్కువ చేసి చూడడం వివక్ష చూపడం తిట్టడం కొట్టడం లాంటివి నేరంగా పరిగణించబడుతుందని అందరూ కలిసిమెలిసి జీవించాలని అన్నారు..ఈ కార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మారంపల్లి రవి, ఏనుగంటి ప్రవీణ్, గ్రామ సర్పంచ్ ఆకుల అంజ గౌడ్ ,మాజీ సర్పంచ్ తంగెల్ల రమేష్,మండల గిరిదావర్ దేవదాస్,జీపీ ఓ లు నరేష్ కుమార్,అంజలి,తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆసరాగా పెద్దపల్లి ఆసుపత్రి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోజమ్మికుంట మండలానికి చెందిన 50 సంవత్సరాల ఒక మహిళ, సిపిడిఓ కార్యాలయంలో సూపర్వైజర్గా పనిచేస్తూ, గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండగా డి డబ్ల్యు ఓ పెద్దపల్లి స్పందించి, మాతా శిశు ఆసుపత్రిలో ఆధునిక సదుపాయాలు మరియు నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని జిల్లా ఆసుపత్రి పెద్దపల్లికి వెళ్లాలని సూచించారు.అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించగా గర్భాశయంలో గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ఇద్దరు పేషెంట్లను పరిశీలించిన అనంతరం, నిపుణులైన వైద్యుల బృందం ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) శస్త్రచికిత్సను మంగళవారం రోజున విజయవంతంగా నిర్వహించి గడ్డలను తొలగించారు. నిమ్మనపల్లికి చెందిన 55 సంవత్సరాల మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉందని నిర్ధారించి సదరు పేషెంటుకు కూడా



అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది, చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ను కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొండగట్టు అంజన్నకు ప్రతిఏటా రెండు జయంతులు

**ప్రజా పక్షం/మల్యాల:** రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట కొండగట్టు అంజన్నకు ఏటా రెండుసార్లు జయంతి ఉత్సవాలు జరుగుతుంటాయి. ఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు హనుమాన్ చిన్న జయంతిని, వైశాఖ మాసం బహుళ దశమి పూర్వాభద్ర నక్షత్రం రోజున పెద్ద జయంతి ఉత్సవాలు కొండగట్టు లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. హనుమాన్ చిన్న జయంతి నుంచి పెద్ద జయంతి మధ్య 41 రోజుల కాల వ్యవధి ఉంటుంది.

కొండగట్టు అంజన్న స్థల పురాణం : దాదాపు నాలుగు వందల ఏళ్ల కిందట కొడిమ్యాలకు చెందిన సింగం సంజీవుడు అనే యాదవుడు ఆవులను మేపుతూ కొండగట్టు ప్రాంతానికి వచ్చాడు.ఆ ఆవుల మంద లోని ఒక ఆవు తప్పి పోయింది.ఆవు కోసం సంజీవుడు వెతకగా పక్కన ఒక చింత చెట్టు కనపడగానే దాని కింద నిద్ర పోయాడనీ, కలలో అంజన్న స్వామి కనిపించి నేను ఈ కొండ ప్రాంతం లో ముళ్లపొదల్లో పడి ఉన్నాను,నాకు



ఎండ,వాన,ముండ్ల నుండి రక్షణ కల్పించు,నీ ఆవు జాడ అదిగో అని చెప్పి అదృశ్యమయ్యాడు. సంజీవుడు మేల్కొని ముళ్ల పొదల మధ్య ఉన్న స్వామివారి విగ్రహంను చూడగానే భక్తి పారవశ్యం తో చేతులెత్తి నమస్కరించగా దూరం నుండి ఆవు అరుచుకుంటూ ఎదురుగా వచ్చిం దని, తర్వాత తన సహచరులతో కలిసి చిన్న ఆలయం నిర్మించినట్లు అర్చకులు, చరిత్రకారులు కథగా చెబుతుంటారు.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు

**ప్రజాపక్షం /పెగడపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఏప్రిల్ 2 (గురువారం) తేదీన పెగడపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. శశి కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామ సభల్లో 2024 మరియు 2025 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను మండల స్థాయి అధికారులు ప్రజలకు వివరించనున్నారు. ముఖ్యంగా చర్చించబోయే అంశాలు వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న రైతు భరోసా, రైతు బీమా, మరియు రైతు రుణమాఫీ, రెవెన్యూ & సివిల్ సప్లై శాఖలో కొత్త రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, విద్యుత్ & గృహ నిర్మాణం శాఖలో గృహ జ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), ఇందిరమ్మ ఇండ్ల పథకం



పురోగతి, ఇతర శాఖలు వైద్య శాఖ ద్వారా MCH కిట్లు, IKP ద్వారా సన్నవడ్ల బోనస్ పథకం వంటి ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించబడుతుంది. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు ఈ గ్రామ సభలకు అధిక సంఖ్యలో హాజరై, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలని మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి గారు కోరారు.

## మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

**ప్రజాపక్షం/జగిత్యాల :** మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రభుత్వం కల్పించిన గొప్ప వరమని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల ఆర్టీసీ బస్సుస్టాండ్ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బస్సుల్లో ప్రయాణం చేసిన మహిళలతో వసతులను అడిగి తెలుసుకుని వారిని షాలువాలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు హహిళలకు ప్రయాణ చార్జిలలో రూ. 10వేల కోట్ల ఆదాయం ఆదా అయ్యిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ రోజువారి ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఈ డబ్బును కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డిపో మేనేజర్తో పాటు జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికితీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మైదంబండ ప్రధాన రహదారి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కరెంట్ పోల్ ను ఢీకొన్న ప్రమాదంలో పెద్దపల్లి జిల్లా సందేపల్లి గ్రామానికి చెందిన గొడుగు సతీష్(45) అనే వ్యక్తి తలకి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు హుటాహుటిన ఓ ప్రైవేట్ వాహనంలో పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా సతీష్ విద్యుత్ స్తంభానికి బలంగా తాకడంతో తలకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కాగా ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రధాన న్యాయమూర్తిని కలిసిన సుల్తానాబాద్ బార్ అసోసియేషన్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, సీనియర్ సివిల్ జడ్జి భవాని, పోక్సో కోర్టు న్యాయమూర్తి స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి మంజుల, సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ లను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, సంయుక్త కార్యదర్శి గుడ్ల వెంకటేష్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పడాల శ్రీరాములు,ఆకారపు సరోత్తం రెడ్డిలు ఉన్నారు.

## ఆటోమిత్ర ఫౌండేషన్ చేయూత..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలోని తోటి ఆటోకార్మికుడు దీర్ఘ కాలి కంగా అనారోగ్యంతో భాదపడుతూ సింగారం గ్రామానికి చెందిన గన్నగోని శ్రీనివాస్గౌడ్ మరణించాడు.తోటి ఆటోకార్మికులు చేయూతగా నిలిచి మంగళవారం యాభైకిలోల బియ్యం ఆటోఫౌండేషన్ మిత్రులు అందించారు. పక్షవాతం వచ్చి పదిసంవత్సరాలు అయిందని ప్రభుత్వం ఆటోనడిపి జీవనాన్ని కొనసాగించే పెద్దదిక్కు కోల్పోవడంతో ప్రభుత్వపరంగా అతడి కుటుంబాన్ని ఆదుకోవాలనికోరారు.మేగినర్సయ్య,గన్నగోని అంజయ్య,అనుప ఎల్లయ్య,అజుమొద్దిన్,బోగశ్రీనివాస్,కట్టెల బాబు,ప్రవీణ్,శివ,ఉన్నారు.

## నామమాత్రంగా పౌరహక్కుల దినోత్సవం!!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండలంలోని పదిర గ్రామంలో సివిల్ రైట్స్ డే సందర్భంగా అన్ని శాఖల అధికారుల పాల్గొనాలి కాని కేవలంలో ఉపసర్పంచ్ అధ్వర్యంలో నిర్వహించి కొన్ని శాఖల అధికారులే పాల్గొనడం పై విమర్శలు లేవనెత్తాయి.పదిన్నర సమయంలో నిర్వహించి పదకొండు గంటలకే ముగించడంతో హక్కులపై అవగాహననామమాత్రంగా ముగించారు.ఉన్నతాధికారులు ఏవిధంగా నిర్ణయం తీసుకుంటారోనని ప్రజలు విస్మయం చెందారు.కనీసం బ్యానర్ కూడ కట్టకపోవడంతో నివ్వెరపోచినట్లైంది.

# రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ



**ప్రజాపక్షం/ముస్తాబాద్:** తెర్లుమద్ది గ్రామంలో సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ ద్వారా 86 మంది రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. వేసవి కాలంలో కూరగాయల కొరతను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులకు టమాటా, బెండకాయ, మిర్చి, తోటకూర, పాలకూర విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, వ్యవసాయ శాఖ అధికారి అనూష, ఏ ఈ ఓ నరేష్, గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య–స్వామి, మామిండ్ల కనకవ్వ–శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అనుప్‌రావు

**ప్రజాపక్షం/కోరుట్ల :** తెలంగాణ బిజెపి నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సోమవారం రోజున ప్రకటించారు. 198 మందితో జాబితాను విడుదల చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ డాక్టర్ అనూప్ రావు నియమితులయ్యారు. గతంలో బి.ఆర్.ఎస్ పార్టీలో రాష్ట్ర నాయకులుగా విశిష్ట సేవలు అందించి తెలంగాణ సాధనలో ముందుండి ఉద్యమం చేసిన నాయకులు డాక్టర్ అనూప్ రావు.తనపై నమ్మకంతో, విశ్వాసంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు,నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, యాదగిరి బాబు, బిజెపి కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డా. అనూప్ రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రుద్ర శ్రీనివాస్, కస్తూరి లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్లు తిరుమల వాసు, పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ ఇరుముడి యాత్ర

**ప్రజాపక్షం/మల్లాపూర్:** హనుమాన్ మండల అర్ధ మండల దీక్ష స్వీకరించిన హనుమాన్ దీక్షపరుల ఇరుముడి యాత్ర మంగళవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా సాగింది. స్థానిక హనుమాన్ దేవాలయం నుండి దీక్ష స్వాములు ఇరుముడి నెత్తిన ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి వాల్గొండా గోదావరి నది తీరాన ఉన్న హనుమాన్ దీక్ష పీఠంలో సమర్పించారు. కాగా మహిళలు పెద్ద ఎత్తున హనుమాన్ దీక్ష స్వాములకు మంగళహారథులతో స్వాగతం పలికి యాత్రను విజయవంతం చేశారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ రమేష్ నాయక్

**ప్రజాపక్షం/పెగడపల్లి:** మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన నాగవత్ బలరాం నాయక్ నిన్న సోమవారం మరణించడంతో రాజారాంపల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడి కుటుంబం అత్యంత నిరుపేద స్థితిలో ఉండటాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ ఇస్లావత్ ర మేష్ నాయక్ తక్షణమే స్పందించారు. బలరాం నాయక్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్, వారి అంత్యక్రియలు నిర్వహించడానికి అయ్యే ఖర్చు నిమిత్తం తన వంతు సహాయంగా రూలు 6000/ ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్ రమేష్ నాయక్‌ను గ్రామస్తులు అభినందించారు.ఈ ఆర్థిక సాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని మృతుడి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాలక్ష్మి పథకంతో మహిళల ఆర్థిక ప్రగతి




**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పది వేల కోట్ల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసిన సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై మహిళా ప్రయాణికులకు ఉచిత టికెట్లు అందజేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ నుండి ఇతర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశారని కొనియాడారు. నియోజకవర్గంలో మహిళా సంఘాల ఆర్థిక ఎదుగుదల కోసం ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ఆరు బస్సులను ఏర్పాటు చేశామని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆదా అవుతున్న నగదును మహిళలు తమ పిల్లల చదువులకు, కుటుంబ అవసరాలకు వాడుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, డిపో మేనేజర్ శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, తోట రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఆర్టీసీ అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద బాలిక వైద్యానికి ఫేస్ బుక్ మిత్రుల చేయూత



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఫేస్ బుక్ పోస్టు కు స్పందించిన సామాజిక మిత్రులు బోన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద బాలికకు రూ.1.20 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు.వివరాలు ఇలా ఉన్నాయి.నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామానికి చెందిన ఈరవేణి లత భూపతి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్దకూతురు మాధురి (14) గత కొన్ని నెలల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది.లతకు కొంత కాలం నుండి తన భర్త భూపతి తో మనస్పర్ధలు ఏర్పడడంతో ఇద్దరు కూతుళ్లతో కలిసి తన తల్లిండ్రుల ఇంటి వద్ద ఉంటోంది. కూతురు వైద్యం కోసం లత ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ వీరి దీనస్థితిని తెలుసుకుని మార్చ్ 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి మిత్రులను సాయం కోరాడు. పోస్ట్ కు స్పందించిన ఎన్నారైలు రూ.1.20 లక్షలు లత బ్యాంక్ ఖాతాకు సాయం అందించారు. దాతలు అందించిన విరాళాలతో బాలికకు వైద్యం అందిస్తున్నారని రమేష్ తెలిపాడు.

## చల్గల్‌లో కేంద్ర విశ్వవిద్యాలయ ఏర్పాటుకు అడ్డుపడుతున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల నియోజకవర్గనికి కేటాయించిన కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చల్గల్ గ్రామంలో కేటాయించిన స్థలాన్ని బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పరిశీలించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం మరికొన్ని రోజుల్లో ప్రారంభం ఆవుతుండగా కేంద్రీయ విశ్వవిద్యాలయానికి స్థల ఎంపికలో స్పష్టత లేకపోవడం చాలా బాధాకరమని దావ వసంత అన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదువుకోవడం అనేది చాలా గొప్ప అవకాశం,అలాంటి అవకాశం మన జగిత్యాల నియోజకవర్గ అదృష్టమని ఆమె అన్నారు. పేద విద్యార్థులు గొప్పగా చదువుకోవాలని తల్లిదండ్రులకు ఉంటుందని అలాంటి విద్యకు జగిత్యాల ఫిరాయింపు ఎమ్మెల్యే అడ్డు తలుగుతున్నారని దావ వసంత అన్నారు. స్థల ఎంపికలో రాజకీయం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం వాటిల్లే విధంగా చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే గారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని దావ వసంత తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలోనే కేంద్ర విశ్వవిద్యాలయం ఉండాలి అది కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉండే చలగల్ గ్రామ ప్రాంతంలోనే ఉండాలని వారు అన్నారు. అధికారులకు ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నారని జగిత్యాల నియోజకవర్గంలో ఉన్న పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అందించాలని నవోదయ కేంద్ర విద్యాలయాలు రావాలని కేసీఆర్ గారి హయాం నుండే ప్రపోజల్ చేస్తే అప్పటినుంచి జరుగుతున్న ప్రయత్నంలో భాగంగానే జగిత్యాలకు కేంద్ర విశ్వవిద్యాలయం ఫలించడం నిజంగా సంతోషకరమైన విషయం అని దావ వసంత అన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రాజకీయ రంగులు పూయకుండా విద్యార్థుల జీవితాలకు నష్టం కలగకుండా త్వరగా స్థల ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని ఆమె అన్నారు. రాజకీయ కొట్లాటల మధ్యల విద్యార్థుల జీవితం ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందిని పక్క జిల్లాల్లో కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి అని ఇక్కడ ఎందుకు జాప్యం జరుగుతుందని దావ వసంత ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, మాజీ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆసిఫ్, బిఆర్ఎస్ నాయకులు ఎల్లా రాజన్న, నలువాల తిరుపతి,పూదరి శ్రీను,బాలే చందు, చెట్లపల్లి మోహన్ రెడ్డి, పిండం శ్రీను, బొల్లారపు ముత్యం,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ 18 రోజుల హుండీ ఆదాయం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 18 రోజులు భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు మంగళవారం వెల్లడించారు. హుండీ ఆదాయం 93,52,748 నగదు రూపం లో వచ్చినట్లు, అదే విధంగా, మిశ్రమ బంగారం 60 గ్రాములు,100 మిల్లి గ్రాములు మిశ్రమ వెండి 2 కిలోల 900 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు.ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో రమాదేవి, శ్రీ రాజమౌళి కరీంనగర్ ఏసీఆఫీస్ , పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి పాల్గొన్నారు.

## వాహన పార్కింగ్ హక్కుల ద్వారా రూ.53.30 లక్షలు ఆదాయం

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వాహన పార్కింగ్ హక్కులకై వేలం పాట నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి , కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు.1ఏప్రిల్ 2026 నుండి 31 మార్చి 2027 వరకు ఏడాదికాలానికి పార్కింగ్ హక్కులు పొందేందుకు 12 మంది వేలంలో పోటీపడగా కాశెట్టి రాజేష్ అత్యధికంగా రూ.53,30,000 లు పాడి హక్కులు పొందినట్లు కమిషనర్ తెలిపారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్స కోసం వచ్చే రోగులకు వైద్యులు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని మోతెమాల వాడ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని చైర్ పర్సన్ ప్రారభించి మాట్లాడారు. జగిత్యాల పట్టణ ప్రజలు తమకు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల, క్రిటికల్ కేర్, మాత శిశు కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోరే జయ గంగమల్లు, దయాల చంద్ర కళ, పిట్ట ధర్మరాజు, క్యాదాసు నవీన్, కూతురు రాజేష్, ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పండిట్ దీన్ దయాళ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/కథలాపూర్:** వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ మహా అభియాన్ 2026 సందర్భంగా 24 గంటల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ గల, సిద్ధాంతపరమైన పార్టీ అని తెలిపారు. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి ప్రత్యేకత దాని బలమైన సిద్ధాంతాలు, దేశభక్తి భావన, మరియు సేవా దృక్పథం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని పనిచేయాలని సూచించారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతం— సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలి అన్న భావనప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో బిజెపి ఘన విజయాలు సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య వక్తలు మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్, పిడుగు ఆనంద్ రెడ్డి,కంటే రాజాం, బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇంఛార్జులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ అమ్మకు అండగా ఆదిలాబాద్ అమ్మఒడి 102 సేవలు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వ 'అమ్మ ఒడి' 102 వాహనాలు కొండంత అండగా నిలుస్తున్నాయి. రోడ్డు సౌకర్యం సరిగా లేని ప్రాంతాల్లో సైతం నేరుగా ఇంటి వద్దకే వెళ్లి సేవలు అందిస్తూ గిరిజనులకు ఇవి వరంగా మారాయి. జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ సేవలు అత్యంత సమర్థవంతంగా కొనసాగుతున్నాయి. 2025 మార్చి నుండి 2026 ఫిబ్రవరి వరకు జిల్లాలో మొత్తం 40,957 మంది ఈ సేవలను వినియోగించుకోవడం విశేషం. నెలవారీ ఆరోగ్య పరీక్షల కోసం గర్భిణులను పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు, స్కానింగ్ కోసం రిమ్స్ ఆసుపత్రికి సురక్షితంగా తరలిస్తున్నారు. ప్రసవం అనంతరం తల్లిని, బిడ్డను తిరిగి క్షేమంగా ఇంటికి



చేర్చడంతో పాటు, నవజాత శిశువుల టీకాల సమయంలోనూ ఈ వాహనాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఎండ, వాన, చలిని లెక్కచేయకుండా సేవలందిస్తున్న పైలట్ల కృషి ఎంతో ప్రశంసనీయం. ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్, జిల్లా మేనేజర్ మనోహర్ ఎప్పటికప్పుడు సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ ఈ పథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణుల వైద్య అవసరాలను తీర్చడంలో 102 వాహనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మారుమూల ప్రాంతాల్లో శిశు మరణాల రేటును తగ్గించడంలో ఈ సేవలు ఎంతగానో దోహదపడుతున్నాయి.

**మాతా శిశు మరణాల నివారణే మా లక్ష్యం..**

**ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో అమ్మఒడి 102 సేవలను మరింత చేరువ చేస్తున్నాం. గర్భిణులు, బాలింతలు క్షేమంగా ఆసుపత్రులకు చేరుకుని, తిరిగి సురక్షితంగా ఇళ్లకు వెళ్లేలా మా సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పైలెట్లు చూపుతున్న చొరవ వల్ల మాతా శిశు మరణాల రేటును తగ్గించగలుగుతన్నాం.

**మారుమూల ప్రాంతాల్లోనూ సమర్థ-వంతంగా సేవలు.. -జిల్లా మేనేజర్ మనోహర్**

ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు సౌకర్యం లేని గ్రామాల్లో సైతం 102 వాహనాలు వెళ్లి సేవలు అందిస్తున్నాయి. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణులకు నెలవారీ పరీక్షలు, స్కానింగ్, టీకాల సమయంలో ఇబ్బంది కలగకుండా చూస్తున్నాం. ఏడాది కాలంలో 40 వేలకు పైగా లబ్ధిదారులకు సేవలు అందించడం మా బాధ్యతాయుతమైన పనితీరుకు నిదర్శనం.

## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

ఐటీడీఏ పీఓ యువరాజ్ మార్మాట్



**ప్రజాపక్షం/ఉట్నూర్:** ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తూ, వారు సులభంగా అర్థం చేసుకునేలా బోధించాలని ఐటీడీఏ పీఓ యువరాజ్ మార్మాట్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చించుఘాట్, వన్వాట్ గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు స్టార్ ఫిఫ్టి కళావాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్య, వైద్యం, భోజన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా విద్యార్థులతో ముచ్చటించి మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని ఆరా తీశారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, వారి విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, సమయపాలన పాటించని ఉపాధ్యాయులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

## ఆకాల వర్షానికి నేలకొరిగిన పంటలు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** రైతులు ఆరు కాలం కష్టపడి పంటను కంటికి రెప్పవలె కోతుల, పందుల బెడద నుండి రక్షించుకుంటూ వస్తున్న రైతుకు అర్థరాత్రి కురిసిన అకాల వర్షానికి రైతుల ఆశలు హావిరైపోయాయి.నెల రోజులలో పంట చేతికి వస్తుందన్న ఆశతో ఉన్న రైతు కన్నీరు మున్నీరై విలపిస్తున్నాడు.మండలంలోని వివిధ గ్రామాలలో మామిడి తోటలలో ఈదురు గాలులకు మామిడి కాయలు భూమిపై పరిచినట్లు రాలిపోయాయి.మొక్కజొన్న రైతులకు లాభసాటిగా ఉండడంతో యసంగి పంటలో అధికంగా సాగు చేయడం జరిగింది.వర్షానికి ఈదురుగాలులకు పంట నెలకొరకడంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేకుండా పోయింది.ఎక్కువగా మొక్కజొన్న, జొన్న, మామిడి, నువ్వు పంటలు నష్టపోవడం జరిగింది.కంజర్ గ్రామంలో పంటలను పరిశీలించడానికి మామిడి తోటలను సర్పంచ్ చందు, హార్టికల్చర్ హెచ్ఓ మౌనిక, హెచ్ ఇఓ దేవన్న పరిశీలించారు. అలాగే మొక్కజొన్న పంటను ఏ ఈఓ రాజేశ్వర్ రెడ్డి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టాన్ని పై అధికారులకు నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతులపై దయతలచి నష్టపోయిన పంటకు పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.గ్రామాలలో అర్థరాత్రి నుండి మధ్యనం వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో తాగడానికి కూడా నీరు లేక పోవడంతో అనేక ఇబ్బందులకు గురయ్యారు.

## రహదారిపై విరిగిపడ్డ చెట్లు..తప్పిన ప్రమాదం

**ప్రజాపక్షం/మావల:** గత రాత్రి కురిసిన అకాల వర్షానికి జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్ ముఖ్య రహదారిపై భారీ వృక్షాలు విరిగి పడ్డాయి. రాత్రి సమయంలో జనసంచారం లేని వేళ ఈ చెట్లు కూలడంతో పెను ప్రమాదం తప్పింది. పట్టణంలోని పలు కాలనీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రహదారిపై చెట్లు విరిగిపడటంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల కు, వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి చెట్లను తొలగించడంతో రాకపోకలు పునరుద్ధరించారు.

# చిన్నారుల చేతికి సీసా!

నిబంధనలు గాలికొదిలేసిన సిండికేట్లు..

తనిఖీలు మరిచిన ఎక్సైజ్ అధికారులు




**ప్రజాపక్షం / రెబ్బెన :** కొమురం భీం జిల్లా రెబ్బెన మండలంలో మద్యం విక్రయాలు హద్దుమీరుతున్నాయి. చట్టం ఏం చెబుతోంది, నిబంధనలు ఏమున్నాయనే కనీస పట్టింపు లేకుండా మద్యం దుకాణదారులు బరితెగిస్తున్నారు. లాభాల వేటలో పడి పసివాళ్ల భవిష్యత్తును బుడిదలో పోసిన పన్నీరు చేస్తున్నారు. పలకా బలపం పట్టుకోవాల్సిన చిన్నారుల చేతికి మద్యం సీసాలు అమ్ముతూ బహిరంగంగానే దందా సాగిస్తుండటం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ విక్రయాలతో చదువుకోవాల్సిన వయసులో పిల్లలు మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గ్రామాల్లో పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు మద్యం షాపుల వద్ద గుమిగూడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మద్యం మత్తులో చిన్నపాటి గొడవలకు దిగుతూ వీధుల్లో అల్లరి చేస్తున్నా వారించేవారే కరువయ్యారు. మద్యం షాపుల యజమానులకు కేవలం కాసులు కురిపించుకోవడంపైనే దృష్టి తప్ప, సమాజంపై పడుతున్న ప్రభావం పట్టడం లేదని తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు మామూళ్ల మత్తు ఎక్కిందో ఏమో కానీ, ఇక్కడ జరుగుతున్న అక్రమాలు వారికి కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. కేవలం మద్యం మాత్రమే కాకుండా, ఈ షాపుల కేంద్రంగా గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాల సరఫరా కూడా జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు చేపట్టాలని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాల లైసెన్సులను తక్షణమే రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో భావి తరాలు మత్తులో చిక్కుకుని నిర్వీర్యమైపోయే ప్రమాదం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

## పది మూల్యాంకన విధులకు ఎవరికీ మినహాయింపు లేదు

జిల్లా విద్యాశాఖాధికారి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన (స్పాట్ వాల్యుయేషన్) విధులకు ఎంపికైన ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఏప్రిల్ 1 బుధవారం నుండి నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో ఈ మూల్యాంకన శిబిరం ప్రారంభం కానుంది. ఈ స్పాట్ క్యాంపునకు విధులు కేటాయించబడ్డ ఉపాధ్యాయులు,సిబ్బంది అందరూ బుధవారం ఉదయం 9 గంటలకే కేటాయించిన కేంద్రంలో హాజరై రిపోర్టు చేయాలని డీఈఓ సూచించా రు. మూల్యాంకన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా,గడుపులోపు పూర్తి చేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ స్పాట్ డ్యూటీల నుండి ఎవరికీ మినహాయింపు లేదని అధికారులు స్పష్టం చేశారు.ఒకవేళ ఎవరైనా ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరైతే లేదా విధుల్లో అలసత్వం వహించినట్లయితే,వారిపై నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పరీక్షల ఫలితాలను సకాలంలో విడుదల చేయడంలో మూల్యాంకన విధి అత్యంత కీలకమైనదని,దీనిని ఉపాధ్యాయులు బాధ్యతగా స్వీకరించాలని కోరారు.

## గ్రామసభ నిర్వహణపై సమావేశం

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 2న జరగబోయే గ్రామసభ కోసం మండల పరిధిలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో డీఈఓ, మండల ప్రత్యేకాధికారి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించామన్నారు. మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ 2న గ్రామపంచాయతీలో జరిగే గ్రామసభలో మండల పరిధిలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు తప్పకుండా సభలో పాల్గొని సభ విజయవంతంజరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల పోగ్రాం ఇంటి పన్ను వసూళ్లు 100 శాతం చేయుటకు



సూచనలు జారీ చేశామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ బ్రహ్మానందం, వ్యవసాయాధికారి పద్మ, మండల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రకృతి వడగళ్లు..రైతన్నకు కన్నీళ్లు..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** ప్రకృతి ప్రకోపానికి రైతన్నకు కన్నీళ్లు తప్పడం లేదు.గాలి వాన బీభత్సానికి తీవ్రంగా నష్టపోతున్నారు.సోమవారం అర్థరాత్రి ఒక్క సారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా మండలంలోని మొక్కజొన్న,వరి పూర్తిగా నేలమట్టం అయింది.మండల కేంద్రానికి చెందిన పూండ్రు మహేష్ రెడ్డి ఆరు ఎకరాల్లో మొక్కజొన్న వేయగా అది కొతకు వచ్చింది.దిగుబడి ఎక్కువగా వస్తుందని ఆశతో ఉన్న ఆ రైతు అర్థరాత్రి ఒక్కసారి వడగళ్లతో వచ్చిన గాలి వాన భీభత్సం సృష్టించి పూర్తిగా నేలమట్టం చేసింది.చేతికొచ్చిన పంట ఇలటా నేలమట్టం కావడంతో ఆందోళన చెందుతున్నారు.ప్రకృతి పడగళ్లతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మండల రైతులు ఆవేదనతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## అడవి కుక్కల దాడిలో దుప్పికి గాయాలు



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండలం చిల్లపెల్లి అటవీ ప్రాంతంలో అడవి కుక్కలు వరుస దాడులకు తెగబడుతున్నాయి. ఇటీవల అడవి కుక్కల దాడిలో ఒక జింక మృతి చెందగా, తాజాగా అదే ప్రాంతంలో మరో దుప్పిపై దాడి చేయడంతో అది తీవ్రంగా గాయపడింది. స్థానికుల సమాచారం మేరకు బీట్ ఆఫీసర్ సంతోష్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన దుప్పికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం దానిని తిరిగి అటవీ ప్రాంతంలోకి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఫారెస్ట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అడవి కుక్కల సంచారంపై అటవీ సిబ్బందిని అప్రమత్తం చేశామని, వన్య ప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అడవిలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ మండలంలోని కోలూర్,గ్రామానికి చెందిన జయశ్రీ సుభాష్ వాగ్మారే అనే మహిళకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.22,500 చెక్కును మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి అయన నివాసంలో మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న,మాజీ సర్పంచులు చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి,తులసి రామ్,నాయకులు పోశెట్టి,మౌళాఖాన్,ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివానలోనూ గ్రామస్తులకు అండగా

**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ మండలం లోని బోంద్రేట్ గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన భారీ గాలివాన బీభత్సం సృష్టించింది.దీనివల్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ క్లిష్ట పరిస్థితుల్లో గ్రామ సర్పంచ్ సింధే రవీందర్ పాటిల్ ఆపద్బాంధవుడిలా స్పందించారు. విద్యుత్ లేకున్నా జనరేటర్ సాయంతో మంగళవారం గ్రామస్తులకు తాగునీటిని అందించారు.ఈ కార్యక్రమంలో నాగేంద్ర పటేల్, చక్రధర పటేల్, రమేష్, వార్డు సభ్యులు పాల్గొని సర్పంచ్ కృషిని అభినందించారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని హిప్పెల్లి గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రే గంగాసాగర శివరామ్,మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.రాజేష్ పాల్గొన్నారు. పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు మోగులాజీ,గంగాప్రసాద్,పశువైద్య సిబ్బంది. జీవన్ సాయినాథ్, స్థానిక రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు సుధా బోయిన తిరుపతి గౌడ్, సుదా బోయిన ప్రణీత్ గౌడ్‌లకు మంగళవారం రోజు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్‌తో పాటు పెండెం శ్రీనివాస్, డాక్టర్ లింబాద్రి, సదానందం గౌడ్, దాప రవి, శ్రీనివాస్ గౌడ్, నర్సాగౌడ్, ప్రకాష్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ ధ్రువీకరణ పత్రాల అందజేత



**ప్రజాపక్షం / కెరమెరి :** కెరమెరి మండలం లోని ఝరి గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకున్న వారికి వివాహ ధ్రువీకరణ పత్రాలను సర్పంచ్ కుమ్రం మోతుబాయి అందజేశారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు వివాహ ధ్రువీకరణ కోసం అభ్యర్థించిన వెంటనే పత్రాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ వివాహ ధ్రువీకరణ పత్రం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మోతీరాం, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే పోలీసుల ధ్యేయం

### హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్

**ప్రజాపక్షం / హాజీపూర్ :** రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా మూడవ దశ అరైవ్ అలైవ్ 2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాల తగ్గింపు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మంగళవారం హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముల్కల రేవు వద్ద ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్య కూడళ్ల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. లేన్ డిసిప్లిన్ డ్రైవ్‌లో భాగంగా తప్పుగా ఓవర్ టేక్ చేసే వాహనాలపై కఠిన తనిఖీలు ఉంటాయని, ఎడమ లేన్ డ్రైవింగ్‌ను తప్పనిసరిగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడంపై పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారులకు అవగాహన కల్పిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్ల ప్రతులు దహనం




**ప్రజాపక్షం/బాల్కొండ :** టియుసిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని బస్సాపూర్, కిసాన్‌నగర్ ఎక్స్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ప్రతులు దగ్ధం చేశామన్నారు. ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న మాట్లాడుతూ దేశంలోబీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావటం జరిగిందని ఈ చట్టాలు పెట్టుబడిదారులకు, కార్పోరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉన్నాయన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా దేశంలోని కార్మికులు, కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవటం సిగ్గుచేటని తక్షణమే కార్మికులకు వ్యతిరేకంగా చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలనిడిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నాలుగు లేబర్ కోడ్ల ప్రతులు దగ్ధంచేశామన్నారు. కార్యక్రమంలో టియుసిఐ నాయకులు ఎండి.నజీర్, నిమ్మల నిఖి, వినోద్‌కుమార్, దినేష్, రాజేష్, రాజు, విజయ, లక్ష్మీ, కీర్తన, గంగాధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## భట్టుపల్లి చౌరస్తా ఇకపై కావేటి సమ్మయ్య కూడలి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పురపాలక సంఘం పరిధిలోని భట్టుపల్లి చౌరస్తాకు సిర్పూర్ మాజీ ఎంఎల్ఏ కీర్తిశేషులు కావేటి సమ్మయ్య పేరు పెట్టాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ వార్డు కౌన్సిలర్ కావేటి విజయ్ కుమార్ తన తండ్రి పేరును చౌరస్తాకు పెట్టాలని కోరగా, సభ్యులందరూ సమ్మతించారు. వార్డు నంబర్ 6, 7 పరిధిలో ఉన్న ఈ కూడలిలో కావేటి సమ్మయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని కౌన్సిల్ నిర్ణయించింది. పట్టణంలో నిర్వహించే శోభాయాత్రలు, జయంతుల కోసం నిధుల మంజూరుకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. ఏప్రిల్ 2న జరిగే హనుమాన్ శోభాయాత్రకు రూ.3 లక్షలు, అంబేద్కర్ జయంతికి రూ.2.56 లక్షలు, ఏప్రిల్ 4న నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు రూ.1 లక్ష కేటాయించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ నిధులతో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మున్సిపల్ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ కొత్తపల్లి అనిత పాల్గొన్నారు. కౌన్సిల్ నిర్ణయాలను సమర్థిస్తూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు వలి, విద్యావతి, బాబురావు, మాణిక్యం, వాసీమ్, రవి, గజ్జి స్వాతి, భాగ్యలక్ష్మి, పోచయ్య, స్వప్న, వనమాల రాము తదితరులు తమ మద్దతు తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజల మనోభావాలకు అనుగుణంగా తీర్మానాలు చేయడం పట్ల హర్షం వ్యక్తమైంది.




## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కృషి




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీపీ సాయిచైతన్య సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరగగా సీపీ సాయిచైతన్య సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి వాటి నిరోధానికి అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసులపై అధికారులు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కమిటీ ఏర్పడి పక్కాగా కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారమందించాలని టోల్‌ఫ్రీ 1908 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీపీ సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరంలోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్‌కుమార ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ దుర్గాప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వర్‌రావు, జిల్లా ఔషధ నియంత్రణాధికారిని శ్రీలత, డీయంఅండ్‌హెచ్ఓ రాజశ్రీ, డీడబ్ల్యుఓ పద్మ పాల్గొన్నారు.

## డి- అడిక్షన్ కేంద్రం పరిశీలించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్ :** గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రత్యేక చికిత్స అందిస్తున్న డవ్ (డి అడిక్షన్) కేంద్రాన్ని మంగళవారం ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంతో పాటు, వాటికి బానిసైన వ్యక్తులను సాధారణ జీవితంలోకి తీసుకురావడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ చర్యలు కొనసాగిస్తోందన్నారు. గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కుటుంబాలు, యువత తీవ్రంగా ప్రభావితమవుతున్నందున ప్రతి ఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు కె నాగరాజు, కె స్వామి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్వీ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ మండలంలోని ఎల్వీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఇఓ నరేందర్,విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ఆహార స్టాళ్లను పరిశీలించి వారి నైపుణ్యాన్ని అభినందించారు.ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు,మాధవ్ రావ్,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/తానూర్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రానికి చెందిన జంజారే అశోక్ గత కొన్ని నెలల నుంచి పక్షవాతంతో బాధపడుతున్నాడు.మెరుగైన వైద్యం కోసం నిజామాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సహకారంతో రూ.52 వేల 500 వందల నగదు మంజూరు అయింది. సిఎం సహాయనిధి చెక్కును మంగళవారం మాజీ ఎంఎల్ఏ నారాయణ రావు పటేల్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ తానూర్ మండల అధ్యక్షుడు పుండ్లిక్,బ్లాక్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధి చంద్రకాంత్,నిర్మల్ జిల్లా ఆత్మ డైరెక్టర్ ఖాదర్ ఖాన్,ఆత్మ డైరెక్టర్ హన్మంతవరావ్,మధు పటేల్,దేవదాస్,బాసీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కు సీఎం సహాయనిధి అందుకున్నా కుటుంబ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పాఠశాలకు బెంచీల పంపిణీ

**ప్రజాపక్షం / జన్నారం :** బాదంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ సాముల్ల విజయలక్ష్మి అన్నారు. మంగళవారం వాలా విజయ జగన్నాథ రావు జ్ఞాపకార్థం కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ సౌజన్యంతో బోయినపల్లి ఉషారాణి, బోయినపల్లి హరిణి, వాలా అశోక్ రావు ఆధ్వర్యంలో పాఠశాలకు 60 డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు దాతలు పూనుకోవడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు దాతల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. బెంచీలను అందజేసిన దాతలకు గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ కాశెట్టి లక్ష్మణ్, వైస్ చైర్మన్ బెదద సత్తయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాడి ప్రభాకర్, సీనియర్ ఉపాధ్యాయులు విద్యాసాగర్, పంచాయతీ సెక్రటరీ సంతోష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉప సర్పంచ్ లక్ష్మీ నారాయణ, మల్యాల మహేష్, మల్యాల తిరుపతి, మాజీ ఎంపిటిసి కాసు వెంకన్న, డీలర్ రమేష్, కాశెట్టి వెంకన్న పాల్గొన్నారు.

# నటరాజ కళాక్షేత్రం విద్యార్థులకు 'బాల పురస్కార్'

**ప్రజాపక్షం / జన్నారం:**హైదరాబాద్ రవీంద్రభారతి వేదికగా కీర్తి అకాడమీ నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో జన్నారం, లక్షెట్టిపేట ప్రాంతాలకు చెందిన నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయి గుర్తింపు పొందుతూ పలువురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మక 'బాల పురస్కార్' అవార్డులను కైవసం చేసుకున్నారు. వివిధ సాంస్కృతిక విభాగాల్లో తమ నృత్య రీతులతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ చిన్నారులకు మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్ర రాజధానిలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రశంసలు అందుకోవడం విశేషం. శిక్షకుల నిరంతర కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని నటరాజ కళాక్షేత్రం డ్యాన్స్ మాస్టర్ డాక్టర్ గాజుల నర్మద తెలిపారు. సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల సంస్థ నిర్వాహకులు డాక్టర్ నరేంద్ర హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రాంతానికి, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తమ పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన గురువులకు ఈ సందర్భంగా తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.




## ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచేందుకు ఫుడ్ పెస్టివల్

**ప్రజాపక్షం/ఎడపల్లి:**విద్యార్థులకు చదువుతో పాటు ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచేందుకే ఫుడ్ పెస్టివల్ నిర్వహిస్తున్నామని కరస్పాండెంట్ సురేష్ అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని మాధవి పాఠశాలలో ఫుడ్ పెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము ఇంటి నుంచి వండి తెచ్చిన పలు రకాల పంటలను ప్రదర్శించి ఉపాధ్యాయులకు వడ్డించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సురేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించడానికి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఫుడ్ పెస్టివల్ ఒక అద్భుతమైన వేదిక అని వారు తెలిపారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతకు తీరని నష్టం

**ప్రజాపక్షం / జన్నారం :**అకాల వర్షం, భీభత్సమైన గాలుల కారణంగా జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు భారీ పంట నష్టం వాటిల్లింది. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి రొటీగూడ గ్రామ పరిధిలో సుమారు 30 ఎకరాల్లో సాగు చేసిన మొక్క జొన్న పంట నేలరాలిపోయింది. దేవుని గూడెం, కామన్‌పల్లి ప్రాంతాల్లోని మామిడి తోటల్లో కాయలు రాలిపోవడంతో సుమారు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రకృతి ప్రకోపానికి గురై ఆర్థికంగా దెబ్బతిన్నామని బాధితులు వాపోతున్నారు. నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం

**ప్రజాపక్షం / రెబ్బన:**రెబ్బన మండలంలోని మదవాయిగూడ పంచాయతీ జెండాగూడలో నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కమిటీ సభ్యులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రామ్టెంకి ఆనంద్, సభ్యులు కైలాష్, జగజంపుల శంకర్, రామ్టెంకి అఖిల్, కాంగ్రెస్ నాయకులు దుర్గం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించుకోవాలి

**ప్రజాపక్షం/బోధన్:**ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా ర్యాలీని ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవాలని, ఇతరులకు, సామాన్యులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య సూచించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని హనుమాన్ జయంతి నిర్వహణ సందర్భంగా బోధన్ లయన్స్ క్లబ్ లో సీపీ సాయి చైతన్య హనుమాన్ జయంతి శోభాయాత్ర ర్యాలీ నిర్వహకులతో, వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ర్యాలీలో ఎవరైనా చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హనుమాన్ జయంతి శోభాయాత్రను గత సంవత్సర క్రితం జరిగిన మాదిరిగానే అనుమతి ఉంటుందన్నారు. అదే రూప్‌లో నిర్వహించాలని, కొత్త రూట్‌లకు అనుమదతి లేదన్నారు. నిర్వహకులు తప్పనిసరిగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని, వారికి ముందుగానే ర్యాలీకి సంబంధించిన సూచనలు తెలియచేయాలన్నారు. డిజే సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదమని తెలియచేశారు. డ్రోన్ల వాడకం నిషేధమని తెలిపారు. ఈ సమావేశంలో ర్యాలీ ఆర్గనైజర్లు వారి సందేహాలు, సలహాలు సీపీ స్వీకరించారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ ఎస్‌హెచ్ఓ వెంకట్ నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీశైలం, సిఐలు, ఎస్సైలు, హిందూ ధర్మ ప్రచార మండలి ప్రవీణ్ గుప్తా, ఆర్గనైజషన్ గోపి, విశ్వ హిందూ పరిషత్ శ్రీహరి కృష్ణ రెడ్డి, మారుతి మందిరం పూజారి ప్రవీణ్ మహరాజ్, లయన్స్ క్లబ్, బజరంగ్‌దళ్, ఆర్య సమాజ్ తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులకు ముప్పు

### ఐఎఫ్‌టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో భవిష్యత్తులో కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సిసిడబ్ల్యుఐఎఫ్‌టియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం శ్రీరాంపూర్‌లో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసేందుకే కేంద్రం ఈ కోడ్‌లను ప్రవేశపెట్టిందని విమర్శించారు. వీటి అమలు వల్ల ఉద్యోగ భద్రత, వేతన పెరుగుదల ప్రశ్నార్థకంగా మారుతాయని, ఆందోళనలు చేసే హక్కుతో పాటు సమ్మె చేసే హక్కును కూడా కార్మికులు కోల్పోతారని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ చర్యలకు పూనుకుందని బ్రహ్మానందం ఆరోపించారు. ఒకవేళ కార్మికులు సమ్మె చేస్తే, ఆ కాలంలో జరిగిన నష్టాన్ని కార్మికులే భరించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. బోనస్, లాభాల వాటా వంటి చట్టబద్ధమైన హక్కులు భవిష్యత్తులో ఉండవని, కార్మిక వర్గం ఈ ప్రమాదాన్ని గుర్తించాలని పిలుపునిచ్చారు.నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు .రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన శ్రీరాంపూర్‌లోని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని ఆయన కోరారు. కార్మికులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాదుగుల శంకర్, రాజేందర్, జంపన్న, అప్పారాజు, తిరుపతి, మహేష్, అనిల్, రాజు, నరసమ్మ, కమల, లక్ష్మి , తిరుమల పాల్గొన్నారు.



## ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్

**ప్రజాపక్షం/ఎడపలి:**చారిత్రక పుణ్యక్షేత్రమైన ఎడపల్లి మండలం జాన్కంపేట్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానాన్ని మంగళవారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ ఎం.హనుమంతరావు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కమీషనర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో కమీషనర్ చర్చించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం కమీషనర్‌కు అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలను సమర్పించి ఆశీర్వచనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సహాయ కమీషనర్ వి.విజయ రామారావు, దేవాదాయ శాఖ పరిశీలకులు బి.కమల, ఆలయ కార్యనిర్వహణ అధికారి గింజపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.



## చెలిమి కార్యక్రమం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**ఏర్గట్ల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో పిఎం శ్రీ చెలిమిలో భాగంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి తరగతి గదిలో బోధన పట్ల ఆకర్షితులను చేసేందుకు కార్యక్రమం అన్నారు. పీఎం శ్రీలో భాగంగా పాఠశాల సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.గంగామోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అనుకూలమైన సానుభూతితో కూడిన వాతావరణాన్ని తరగతి గదిలో ఏర్పాటు చేయటం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇ ందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. తమ ఆలోచనలకు తగ్గినట్లుగా నేమ్ ట్యాగ్‌లను తయారు చేయటం, తోటి స్నేహితులను అనుకరించే మిర్రర్ రిఫ్లెక్షన్, తమ అభిరుచులు, అలవాట్లను వివరించే హ్యాండ్ డ్రాయింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులంతా సులభంగా అన్ని విషయాలు నేర్చుకునేలా ఈ చెలిమి కార్యక్రమం ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునీరుద్దీన్, ప్రసాద్, రాజశేఖర్, సమితి, శ్రీనివాస్, విజయ్, రాజేందర్, రాజనర్సయ్య, జ్యోతి, ట్వింకిల్‌కుమార్, నరేష్ పాల్గొన్నారు.
ఫోటో రైటప్ 31 ఎంసిఐ 18 ఎ : మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి డి. భాగ్యవతి

## ఏప్రిల్ 2న గ్రామ సభలు

**ప్రజాపక్షం / కాసిపేట :**ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి డి. భాగ్యవతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె కాసిపేట మండలంలోని చిన్న ధర్మారం, కాసిపేట, ముత్యంపల్లి గ్రామ పంచాయతీలను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు మార్గదర్శకాలు, సూచనలు అందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉదయం 10 గంటలకు ఈ సభలు ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు వేదిక కావాలని ఆమె పేర్కొన్నారు. నిర్ణీత సమయానికి సభలు సక్రమంగా జరిగేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని, సర్పంచులు, గ్రామ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ సభల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆకాల వర్షానికి నేలకొరిగిన వరి పంట

**ప్రజాపక్షం/ఎడపలి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో అకాల వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట నేలకొరిగింది. మరో ఐదు నుంచి 15రోజుల్లో చేతికొచ్చే వరి పంట మంగళవారం ఉదయం కురిసిన గాలితో కూడిన వర్షానికి నేలకొరిగింది. మండల కేంద్రం శివారుతో పాటు పలు గ్రామాల్లో ముందుగానే వేసిన పంట ప్రస్తుతం కోత దశలో ఉంది. మండలంలో సుమారు 200ఎకరాల పంట నేలకొరిగి నష్టం సంభవించింది. కొన్ని గ్రామాల్లో పంట నేలకొరగడమే కాకుండా గింజలు సైతం రాలిపోయాయని, పంట పొలాల్లో భారీగా వర్షం నీరు చేరడంతో జరిగిన పంట నష్టం అంచనా వేయడం జరుగుతుందని నివేదికలు ఉన్నతాధికారులకు అందిస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వర్ తెలిపారు.

## టీపీసీసీని కలిసిన నాయకులు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరె నాగమణి స్వామి, వైస్‌చైర్‌పర్సన్ సంటి లత నర్సయ్య కలిసి సన్మానించారు. కౌన్సిలర్లు ఆరేపల్లి శ్రీజ నాగేంద్ర, వర్ష కుశలత, తోట సతీష్, అంజు, సందీప్, సంగ్య నాయక్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ కలిసారు. పీసీసీ అధ్యక్షులు స్వంత మండలంలో భీమ్‌గల్ మున్సిపాలిటీని కైవసం చేసుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, అలాగే భీమ్‌గల్ మున్సిపల్ నూతన భవనం తహసీల్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, చెత్త సేకరణ కోసం నూతన వాహనాలను మంజూరి ఇప్పించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

# పేదలకు వరంగా పెదపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు పేదలకు వరంగా మారాయి. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తున్న పెద్దపల్లి మాతా శిశు కేంద్రం, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్, వైద్య బృందానికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. పెద్దపల్లి మండలం రాగినేడు సర్పంచ్ సోమ కుమార్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్ లను మంగళవారం ఘనంగా సన్మానించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో చేస్తున్న కృషిని అభినందించారు. వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక చొరవ, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కృషికి ఫలితంగా వైదులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలు ఖర్చయ్యే హెర్నియా, గాల్ బ్లాడర్ స్టోన్స్ (పిత్తాశయ రాళ్లు) వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా



నిర్వహిస్తున్న జిల్లా ఆసుపత్రి రాష్ట్రంలో నెంబర్ వన్ ఆసుపత్రిగా గుర్తింపు పొందింది. డాక్టర్ శ్రీధర్,అన్ని విభాగాల వైద్యులు పేద ప్రజల పాలిట దేవుళ్లుగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్ జంగిలి శేఖర్, డీసీసీ కార్యవర్గ సభ్యుడు సూత్రపు పరమేష్, గుమ్మడి విజయ్, మార్కెట్ డైరెక్టర్ సోమ చంద్రయ్య, చింతపండు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. వైద్య సేవలలో అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ శ్రీధర్, వైద్య బృందాన్ని శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో సేవలందించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మల్లాపూర్ మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని బజరంగ్దళ్, విహెచ్ పి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన వీర హనుమాన్ విజయాత్ర అత్యంత ఘనంగా జరిగింది. మల్లాపూర్ గ్రామం తో పాటు సుదూర గ్రామాల నుండి హనుమాన్ దీక్ష స్వాములు హిందూ బాంధవులు పెద్ద ఎత్తున విజయ యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు. స్థానిక హనుమాన్ ఆలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఈ యాత్రలో ప్రజాప్రతినిధులు, హనుమాన్ దీక్ష స్వాములు, బజరంగ్ దళ్ వి హెచ్ పి నాయకులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో జరగబోయే మహనీయుల జయంత్యుత్సవాలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, తన ఛాంబర్ లో జయంతోత్సవాలకు సంబంధించి కార్య నిర్వహణ పై సమావేశాన్ని నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ఏప్రిల్ 5న డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాల సందర్భంగా మహనీయుల జీవిత చరిత్రను, వారు సమాజానికి చేసిన సేవలను నేటి తరానికి చాటిచెప్పేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రచారంలో భాగంగా కరపత్రాలు, గోడ పత్రికల ముద్రణతో



పాటు ప్రధాన కూడళ్లలో విగ్రహాల అలంకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఉత్సవాల నిర్వహణలో కుల సంఘాల, ప్రతినిధులు, మేధావుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ,మండల రవీందర్, వివిధ దళిత కుల సంఘాల నాయకులు,సంఘాల ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పఠనంతో అన్ని శుభాలే

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:**హనుమాన్ చాలీసా పఠనంతో అన్ని శుభాలే కలుగుతాయని జగిత్యాలకు చెందిన వేద పండితుడు తిగుళ్ల విశ్వనాథ శర్మ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల అధినేత ముసిపట్ల రాజేందర్ రూపొందించిన 20 వేల హనుమాన్ చాలీసా కార్డులను స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో విశ్వనాథ శర్మ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హనుమాన్ చాలీసా కార్డులను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్, శ్రీనివాస్, ఉమాపతి, రంజిత్, కృష్ణ, సంతోష్ తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్




సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు.అనంతరం అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని మన పిల్లలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. మహిళతోనే మానవ మనుగడ అని, మహిళ సహకారం లేకపోతే ప్రగతి శూన్యం, భూమాతను మించి భారం మోస్తూ, సృష్టికి మూలాధారమైన స్త్రీ మూర్తులని అన్నారు. భార్యగా కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే, ఉద్యోగినిగా సేవలందిస్తున్న మహిళలను అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంతో, చాకచక్యంతో ముందుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ఉపాఅధ్యక్షుడు బి.టి.మురళీ కృష్ణ, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్,పి.రాజేశం, సేవా కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ,మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు,లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నిర్దేశించిన పరిణామాలు కచ్చితంగా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ముత్యంపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగవంతం చేయాలని, ఆర్థికపరమైన సమస్యలు ఎదురైతే ఐకెపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని లబ్ధిదారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ నరసింహారావు హౌసింగ్ పీడీ ప్రసాద్ తాసిల్దార్ శ్రీనివాస్ జగదీష్ , సర్పంచ్ నరేష్ సంబంధిత అధికారులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో భక్తులు స్వామి వారి దర్శణం

**ప్రజాపక్షం/మల్యాలః** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో నేటి నుంచి ప్రారంభం అయ్యే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులు ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళ వారం మల్యాల అడ్డ రోడ్ వద్ద గల కొత్త సురేష్ పంక్షన్ హాల్ లో పోలీస్ సిబ్బందికి విధులు కేటాయించిన సందర్భంగా వారికి దిశా నిర్దేశం చేశారు. కొండగట్టు జయంతి ఉత్సవాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 914 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బందోబస్తును 5 సెక్టార్లుగా విభజించి, 3 షిఫ్టుల విధానంలో పోలీసు సిబ్బందికి విధులు కేటాయించినట్లు వెల్లడించారు. జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు,దీక్ష పరులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు,దీక్ష స్వాములతో పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇస్తూ విధులు నిర్వర్తించాలని, ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా దేవస్థానం, మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటల పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు.

## ధర్మపురిలో పోలీస్ ఆంక్షలు

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఏప్రిల్ 2న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ధర్మపురి పుణ్యక్షేత్రంలో పోలీస్ శాఖ పక్షాన పలు ఆంక్షలు విధిస్తున్నట్లు ధర్మపురి ఎస్సై గురుక మహేష్ తెలిపారు. జిల్లాలోని మరో పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న స్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామిని దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్ నిర్దిష్ట స్థలంలోనే పెట్టాలని ఎస్సై పేర్కొన్నారు. ముఖ్యంగా హనుమాన్ చౌరస్తా నుండి ఆలయనాకి వెళ్లే రహదారి అలాగే గాంధీ విగ్రహం నుండి నందీ కూడలి వరకు రహదారిపై భక్తులు,స్థానికులు ఎవరూ కూడా వాహనాలు నిలుపరాదని తెలిపారు.13 మందికి జరిమానా ధర్మపురి పట్టణంలో మంగళవారం పార్కింగ్ స్థలంలో కాకుండా పబ్లిక్ ప్లేస్ లో పార్కింగ్ చేసిన 13 మంది వాహనదారులకు ఫైన్ విధించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ధర్మపురిని సందర్శించే యాత్రికులు,స్థానిక ప్రజలు పోలీసు శాఖ కు సహకరించాలని ఎస్సై జి.మహేష్ సూచించారు

## ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో మంగళవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల జిల్లా, జగిత్యాల బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి గ్రామ యువత,హనుమాన్ భక్తుల నుండి అనూహ్య స్పందన లభించింది.గ్రామంలోని సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహించిన శిబిరంలో 53 మంది హనుమాన్ భక్తులు, దొంతాపూర్, తీగెల ధర్మారం గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్, ధర్మపురి మెడికల్ ఆఫీసర్ డా.జి.రవి హాజరై రక్తదాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఆకుతోట శ్రీనివాసరెడ్డి,కోశాధికారి డా.సుధీర్ కుమార్,దొంతాపూర్ సర్పంచ్ సుద్దాల స్వరూప, సత్తయ్య,తీగెల ధర్మారం సర్పంచ్ పందిరి అశోక్, వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## మహిళల సమగ్ర అభివృద్ధేయే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్రంలోని మహిళల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ అన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జగిత్యాల డిపో ఆధ్వర్యంలో ధర్మపురి బస్టాండ్ ఆవరణ లో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసిన 290 కోట్ల మహిళలు సుమారు పదివేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి మున్సిపాలిటీ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ లు మాట్లాడుతూ తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంపూర్ణ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ప్రభుత్వం ఏర్పాటు అయిన 48 గంటలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోశ్రీనివాస్ స్వామి, శ్రీనివాస్,ఎస్ జె రెడ్డి ,డిపో సిబ్బంది ప్రయాణికులు , తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్‌కు డిఇఒ సన్మానం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఇటీవల ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా నియామకమైన ధర్మపురి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగనబట్ల దినేష్ ను మంగళవారం జిల్లా విద్యాధికారి కె రాము, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందించి శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపురి ఎంఈఓ సీతాలక్ష్మి, యూపీఎస్ హెచ్ఎం పెంద్యాల మహేందర్, ఉపాధ్యాయులు గాదె శ్రీనివాస్, ముత్యాల సురేష్,గొల్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రయివేటు పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో.. జగిత్యాల జిల్లా గ్రంథాలయ అధ్యక్షులుగా ఎన్నికైన సంగనబట్ల దినేష్ ను మంగళవారం ధర్మపురి మండల ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాజాల రవీందర్, అరికెల్ల సతీష్,గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చిలివేరి శ్యామ్,గట్ల శ్రీనివాస్, తోట శంకర్, రమేష్, పాల్గొన్నారు.